# హైదరాబాద్‌లో బాలుడిపై వీధికుక్కల దాడి..

**-ఆడుకుంటుండగా విరుచుకుపడిన 10 శునకాలు**
**-తలకు తీవ్ర గాయాలు, విషమంగా బాలుడి పరిస్థితి**
**-అధికారులు పట్టించుకోవడం లేదంటున్న స్థానికులు**

**తెహల్కా :** హైదరాబాద్ నగరంలో వీధికుక్కలు మరోసారి బీభత్సం సృష్టించాయి. ఇంటి బయట ఆడుకుంటున్న ఓ చిన్నారిపై సుమారు 10 వీధికుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా -మిగతా2లో


తెహల్కా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం








హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 91 | బుధవారం ,13 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-


# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుపై స్పెషల్ డ్రైవ్

- జూన్ 2న ఆదిలాబాద్ లో ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత ప్రారంభం
- నియోజక వర్గం యూనిట్ గా స్థలాల గుర్తింపు
- ఈనెల చివరిలోగా హైదరాబాద్ లో ఇండ్ల స్థలాలు కలిగిన వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు
- ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సమీక్ష లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




**తెహల్కా :** రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో గౌరవ -మిగతా2లో



# మిషన్ మోడ్‌లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలి

**కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు**
**రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలి**
**కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పర్యవేక్షించాలి**
**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**తెహల్కా :** మిషన్ మోడ్‌లో పనిచేసి రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ, పురోగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో తలెత్తిన ఇబ్బందులు, సమస్యలపై కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని సూచించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకో వడంతోపాటు కొనుగోలు చేసిన -మిగతా2లో



# నీట్ పేపర్ లీకేజీ, రద్దు..

**కేంద్రంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు**

**-విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని ఆగ్రహం**
**-పరీక్ష రద్దు కేంద్రం వైఫల్యమన్న కేటీఆర్**
**-2024లో కూడా ప్రశ్నాపత్రం లీకైందన్న కేటీఆర్**



**తెహల్కా :** వైద్య విద్య జాతీయ అర్హత పరీక్ష (నీట్-యూజీ) 2026 పరీక్ష రద్దుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా పరీక్ష రద్దు పరిస్థితి రావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. ఇది కేంద్రానికి సిగ్గుచేటు అన్నారు. → 2లో

# హైకోర్టును ఆశ్రయించిన బండి సంజయ్ కుమారుడు




**-బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై పోక్సో కేసు**
**-17 ఏళ్ల బాలికను వేధించాడంటూ కేసు నమోదు**
**-కేసు కొట్టివేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన బండి సంజయ్**

**తెహల్కా :** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ తనపై నమోదైన పోక్సో కేసును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు 2



# పంట కొనుగోళ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**తెహల్కా :** ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జిల్లాల్లో ఎక్కడ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తుందని తెలిపారు.ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. -మిగతా2లో

# తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉపాధి కల్పిస్తాం



**తెహల్కా :** తెలంగాణ రాష్ట్రంలోని నర్సులకు విదేశాల్లో ముఖ్యంగా జర్మనీలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. -మిగతా2లో




# మంత్రి పొన్నం వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు

**తెహల్కా :** తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. -మిగతా2లో

# పుష్ప లాంటి సినిమాను ఇతర రాష్ట్రాల్లో ఆ విధానంలోనే ప్రదర్శించారు

**-హీరోలకు, నిర్మాతలకు తెలంగాణ ఎగ్జిబిటర్ల విజ్ఞప్తి**
**-ఇతర రాష్ట్రాల్లోని సింగిల్ స్క్రీన్‌లలో పర్సంటేజీ షేరింగ్ విధానంలో ప్రదర్శించినట్లు వెల్లడి**
**-పర్సంటెజీ విధానంతో మల్టీప్లెక్సులు ప్రయోజనం పొందుతున్నట్లు వెల్లడి**



**తెహల్కా :** 'పుష్ప' లాంటి సూపర్ హిట్ సినిమాలను ఇతర రాష్ట్రాలలోని సింగిల్ స్క్రీన్‌లలో పర్సంటేజీ షేరింగ్ విధానంలో ప్రదర్శించారని, కానీ తెలుగు రాష్ట్రాలలో ఆ అవకాశం దక్కడం లేదని తెలంగాణ ఎగ్జిబిటర్లు ప్రముఖ హీరోలు, నిర్మాతలను ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇండస్ట్రీ బాగుపడాలంటే పర్సంటేజీ షేరింగ్ విధానంలో సింగిల్ స్క్రీన్లు రన్ చేయడం తప్పనిసరి అని తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ల మనుగడకు టాలీవుడ్ స్టార్ హీరోలు, నిర్మాతల మద్దతును తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ కోరింది. తాము ఎదుర్కొంటున్న పరిస్థితులను ఆ ప్రకటనలో వివరించింది. -మిగతా2లో

# బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ భేటీ

**ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం నిర్వహించిన కేసీఆర్**
**పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం**
**పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఫోకస్**



**తెహల్కా :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై ఈ భేటీలో స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై కేసీఆర్ ప్రత్యేకదృష్టి సారించారు. ఇందులో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం... జిల్లా, నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌ఛార్జుల నియామకం, అలాగే అంతర్గత కమిటీల ఏర్పాటుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడానికి ఈ సంస్థాగత మార్పులు దోహదపడతాయని -మిగతా2లో

తెహెల్కా జాతీయ తెలుగు దినపత్రిక ప్రతి వార్త సంచలనం
బుధవారం ,13 మే, 2026

## నీట్ పేపర్ లీకేజీ, రద్దు...

**-మొదటి పేజీ తరువాయి:** ఎన్డీయే వైఫల్యం విద్యార్థులకు శాపంగా మారిందని అన్నారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందు రోజే లీక్ అయ్యాయని ఆరోపించారు. కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో కూడా ప్రశ్నాపత్రం లీకైందని గుర్తు చేశారు. ఎన్డీయే ప్రభుత్వం వైఫల్యం వల్లే మరోసారి అలాంటి పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్ష రద్దుపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థులు మానసిక వేదనకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లీకేజీతో ప్రతి దశలో మోసాలు కనబడుతున్నాయని విమర్శించారు. నీట్ పరీక్ష వ్యవస్థే పెద్ద కుంభకోణమని, ప్రతి సంవత్సరం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ప్లస్ టూ పరీక్షల్లో స్కోర్ ఆధారంగా ఎంబీబీఎస్ సీట్లు కేటాయించే పాత విధానం తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## హైకోర్టును ఆశ్రయించిన బండి సంజయ్ కుమారుడు

**-మొదటి పేజీ తరువాయి:** ఈ పిటిషన్‌పై ఈ నెల 14వ తేదీన బుధవారం హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో విచారణ జరగనుంది. న్యాయస్థానం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. కేసు వివరాల్లోకి వెళితే... ఒక 17 ఏళ్ల మైనర్ బాలికను భగీరథ్ వేధిస్తున్నాడంటూ ఆ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మే 8వ తేదీన హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. అయితే, ఈ ఆరోపణలను భగీరథ్ తరపున వర్గాలు ఖండిస్తున్నాయి. ఇది కావాలని చేస్తున్న కుట్రగా వారు పేర్కొంటున్నారు. మరో ఆసక్తికరమైన మలుపు ఏంటంటే... ఆ బాలిక, ఆమె తల్లి తనను డబ్బు కోసం బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని భగీరథ్ కూడా ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు అదే రోజు (మే 8) కరీంనగర్ పోలీసులు బాలిక, ఆమె తల్లిపై కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల విచారణ ప్రస్తుతం కొనసాగుతోంది.

## పంట కొనుగోళ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**-మొదటి పేజీ తరువాయి:** ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు: మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు కొంత మంది ధాన్యాన్ని తెలంగాణలో కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారని, దీంతో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు ధాన్యం తీసుకురాకుండా సంబంధిత జిల్లా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

## తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉపాధి కల్పిస్తాం

**-మొదటి పేజీ తరువాయి:** మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో 'ట్రిపుల్ విన్' ప్రోగ్రాం వివరాలను వెల్లడించారు. ఈ ప్రోగ్రాం కింద శిక్షణ పొందిన సుమారు 79 మంది నర్సులు త్వరలోనే జర్మనీకి వెళ్లనున్నారని తెలిపారు. జర్మనీలో రోగులతో సంభాషించడానికి జర్మన్ భాష అత్యంత అవసరమని, అందుకే నర్సులకు 'బీ2' స్థాయి వరకు భాషా శిక్షణ ఇప్పిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి విదేశీ విద్యానిధి కింద, అభ్యర్థుల వీసా, ఇతర ఖర్చులపై ప్రభుత్వం 50శాతం సబ్సిడీ అందిస్తోందని హామీ ఇచ్చారు. ఏజెంట్ల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వ సంస్థ అయిన 'టామ్‌కామ్' ద్వారా ఈ నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జర్మన్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, శిక్షణ పొందిన విద్యార్థులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శిక్షణలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## మంత్రి పొన్నం వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు

**-మొదటి పేజీ తరువాయి:** పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు.

**పారదర్శకంగా విచారణ..**

'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాలిక కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తిమంతుడైనా సరే, బాధితురాలికి తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో బాలుడిపై వీధికుక్కల దాడి..

**-మొదటి పేజీ తరువాయి:** ఈ దారుణ ఘటన బీఎన్ రెడ్డి నగర్ సమీపంలోని టీచర్స్ కాలనీలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... సిద్దిపేటకు చెందిన ఆద్విక్ అనే బాలుడు వేసవి సెలవుల కోసం టీచర్స్ కాలనీలో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చాడు. సోమవారం ఇంటి సెల్లార్‌లో ఆడుకుంటుండగా, ఒక్కసారిగా 10 వీధికుక్కలు అతడిపై విరుచుకుపడ్డాయి. బాలుడి అరుపులు విన్న స్థానికులు వెంటనే అక్కడికి పరుగెత్తుకొచ్చి కుక్కలను తరిమికొట్టారు. అయితే, అప్పటికే కుక్కలు బాలుడి శరీరంపై తీవ్ర గాయాలు చేశాయి. ఈ దాడిలో బాలుడి తలపై చర్మం ఊడిపోయిందని, తీవ్ర రక్తస్రావం అయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కుటుంబసభ్యులు వెంటనే చిన్నారిని సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆద్విక్ పరిస్థితి విషమంగా ఉందని, వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిసింది. ఈ ఘటనతో కాలనీవాసులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వీధికుక్కల సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ దారుణం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మిషన్ మోడ్‌లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలి

**-మొదటి పేజీ తరువాయి:** కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని సూచించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవడంతోపాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని ఆదేశించారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని, అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకూ వెనకాడొద్దన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాలని, ప్రతీ అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల్లో గోడౌన్స్ సమస్య ఉన్నట్లు తెలుస్తోందని, అలాంటి ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలాచూడాలని సూచించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిపోర్ట్ పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలని, వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు.ప్రతీ ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ప్రతీ రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు. లారీల కొరతను అధిగమించేందుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుపై స్పెషల్ డ్రైవ్

**-మొదటి పేజీ తరువాయి:** మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా మంగళవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనసభ స్పీకర్ జి.ప్రసాద్ కుమార్ రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డి.శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహ్మద్ అజారుద్దీన్, శాసన మండలిలో చీఫ్ విప్.పి.మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదని అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి ప్రభుత్వం నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో 2బిహెచ్ కె ఇండ్లను నిర్మించి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వారికి కేటాయించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇండ్లు తీసుకున్న లబ్ధిదారులు అక్కడ నివసించడానికి సంసిద్ధతం వ్యక్తం చేయడం లేదని క్షేత్ర స్థాయి పరిశీలనల్లో స్పష్టమైందన్నారు. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ స్థలాలు, మురికివాడలు, భూదాన్, గతంలో వివిధ పథకాల కింద నిర్మించిన ఇళ్లు శిధిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఆ ఇండ్లపై స్పెషల్ డ్రైవ్**

2 బిహెచ్ కె ఇండ్లకు లబ్ధిదారులను కేటాయించడానికి యుద్ధప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తి అయిన వాటికి, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న వాటికి ఈ నెలాఖరు కల్లా లబ్ధిదారులను గుర్తించాలని, అది కూడా ఆ కాలనీలకు అయిదు నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న వారినే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలన్నీ పూర్తైన ఇండ్లలో లబ్ధిదారులు ఉండేలా చూసేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కాలనీల్లో మంచినీరు, డ్రైనేజి, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇండ్ల స్థలాలు ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, పనితీరు మెరుగుపడాలని అన్నారు. పీడీలు తమ పరిధిలో గతంలో నిర్మించిన జెన్ఎన్ యుఆర్ఎం, రాజీవ్ గృహకల్ప, వాంబే హౌసింగ్ కాలనీలన్నిటిని సందర్శించాలని స్పష్టంగా నిర్దేశించారు.

**అంగుళం అన్యాక్రాంతమైనా సహించేది లేదు**

అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో యుఎల్ సి భూములు కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా కొంత భాగాన్ని రిజిస్ట్రేషన్ చేశారని , స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకుని రాగా వెంటనే సంబంధిత సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాశ్వత భవనాలు లేని ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రెవెన్యూ, ఫారెస్టు సరిహద్దు వివాదాలకు ముగింపు పలికేలా రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరిశ్రమలు ఐటీ శాఖలు, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం ముఖ్యమైనదని అన్నారు. ఇది చాలా పకడ్బందీగా అమలవుతున్నదని ఈ పథకాన్ని ఇదే విధంగా ముందుకు తీసుకెళ్లాలని, పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పేదరికమే అర్హతగా లబ్దిదారుల ఎంపిక చేపడుతున్నామని ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని స్పష్టం చేశారు. తాము ఎలాంటి భేషజాలకు పోవడం లేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు. కలెక్టర్లు ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. శాసనసభ స్పీకర్ జి. ప్రసాద కుమార్ మాట్లాడుతూ, శాసనసభలో తీసుకున్న నిర్ణయం మేరకు సమావేశాలు నిర్వహించడం పట్ల మంత్రి కి అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం చాలా గొప్పగా అమలు అవుతున్నదని, జిల్లా స్థాయిలో కలెక్టర్లు ప్రతివారం ఈ పథకాన్ని సమీక్షించి పేదలకు మేలు కలిగేలా చూడాలన్నారు.

## బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ భేటీ

**-మొదటి పేజీ తరువాయి:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై ఈ భేటీలో స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం... జిల్లా, నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌ఛార్జుల నియామకం, అలాగే అంతర్గత కమిటీల ఏర్పాటుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడానికి ఈ సంస్థాగత మార్పులు దోహదపడతాయని నాయకత్వం భావిస్తోంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ, మండలి పక్షాల ప్రముఖ నేతలు పాల్గొన్నారు. హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మధుసూదనాచారి, ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, బండ ప్రకాశ్ ముదిరాజ్, వి. గంగాధర్ గౌడ్, జోగినపల్లి సంతోశ్ కుమార్, నారదాసు లక్ష్మణరావు, ఆర్. శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, టి. జీవన్ రెడ్డి, సోమా భరత్ కుమార్ గుప్తా, సత్యవతి రాథోడ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సురేశ్ రెడ్డి, మహమూద్ అలీ, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు ఇతర రాజకీయ సవాళ్లపై ఈ సమావేశంలో నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రభుత్వ విధానాలపై పోరాటం చేస్తూనే, ప్రజల్లోకి పార్టీని మరింత సమర్థవంతంగా తీసుకువెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలను ఈ సమావేశంలో సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించాలని, అలాగే జిల్లా పర్యటనల ద్వారా క్యాడర్‌తో నేరుగా మమేకం కావాలని కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.

## పుష్ప లాంటి సినిమాను ఇతర రాష్ట్రాల్లో ఆ విధానంలోనే ప్రదర్శించారు

**-మొదటి పేజీ తరువాయి:** 'పుష్ప' లాంటి సూపర్ హిట్ సినిమాలను ఇతర రాష్ట్రాలలోని సింగిల్ స్క్రీన్‌లలో పర్సంటేజీ షేరింగ్ విధానంలో ప్రదర్శించారని, కానీ తెలుగు రాష్ట్రాలలో ఆ అవకాశం దక్కడం లేదని తెలంగాణ ఎగ్జిబిటర్లు ప్రముఖ హీరోలు, నిర్మాతలను ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇండస్ట్రీ బాగుపడాలంటే పర్సంటేజీ షేరింగ్ విధానంలో సింగిల్ స్క్రీన్లు రన్ చేయడం తప్పనిసరి అని తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ల మనుగడకు టాలీవుడ్ స్టార్ హీరోలు, నిర్మాతల మద్దతును తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ కోరింది. తాము ఎదుర్కొంటున్న పరిస్థితులను ఆ ప్రకటనలో వివరించింది. రెంట్/పర్సెంటేజీ సిస్టం సింగిల్ స్క్రీన్లకు ఇకపై ఆచరణ యోగ్యం కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో సింగిల్ స్క్రీన్లను కాపాడేందుకు పూర్తిస్థాయి పర్సంటేజీ షేరింగ్ విధానం అవసరమని తెలిపింది. ప్రస్తుతం సినిమాలు ఎక్కువ రోజులు ప్రదర్శితం కావడం లేదని, ఎఫ్-2 లాంటి కొన్ని సినిమాలు 8 వారాల పాటు ప్రదర్శితమయ్యాయని గుర్తు చేసింది. ధురంధర్ వంటి బ్లాక్ బస్టర్ సినిమా కూడా థియేటర్లలో తక్కువ వారాలే ఆడిందని తెలిపింది. మారుతున్న కాలాన్ని బట్టి ప్రేక్షకులలో కూడా మార్పు వచ్చిందని వెల్లడించింది. పర్సెంటేజీ విధానంతో మల్టీప్లెక్స్‌లు ఇప్పటికే ప్రయోజనం పొందాయని తెలిపింది. పుష్పలాంటి హిట్ చిత్రాలను ఇతర రాష్ట్రాలలో సింగిల్ స్క్రీన్‌లలో పర్సంటేజీ షేరింగ్ విధానంలోనే ప్రదర్శించినట్లు తెలిపింది. తెలుగు రాష్ట్రాలలోని సింగిల్ స్క్రీన్‌లకు ఈ అవకాశం దక్కకపోవడం అసమానత అవుతుందని పేర్కొంది. కొవిడ్‌కు ముందున్న రెంటల్ విధానాన్ని నిర్మాతలు కొనసాగించడం ప్రస్తుతం భారంగా మారిందని పేర్కొంది. పర్సంటేజీ విధానం కొనసాగించడం పరిశ్రమకు అవసరమని ఆ ప్రకటనలో పేర్కొంది. రిస్క్, రివార్డులను సమానంగా పంచుకోవాలని కోరింది.

## హనుమాన్ జయంతి మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు: ప్రేమ కుమార్



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ న్యూస్ మే 12

అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం కమిటీ చైర్మన్ మరియు సభ్యుల ఆహ్వానం మేరకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో, భజన కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ప్రేమకుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, బండారు ప్రసన్నాంజనీయలు, తుంగం శ్రీనివాస్ రావు, బొల్లి శ్రీనివాస్ రావు, పవన్, తుంగ రామారావు, జల్ల రవి, ఆర్. జగన్నాథం, మధు, దేవాలయ కమిటీ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శ్రీ బాల ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 12

హనుమాన్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి బగ్ అమీర్ శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయం నందు విశేష పూజా కార్యక్రమాలు మరియు మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణరావు, రమణ పంతులు బృందం మరియు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అందరూ హాజరై తీర్థ ప్రాంతాలు, అన్న ప్రసాదం తీసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సువర్చలా సహిత ఆంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవం

-14న, వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న
-ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.



ఎల్.బి.నగర్,నాగోల్, మే 12,తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హనుమాన్ జయంతి సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధిలోని రామాలయం దేవాలయం నందు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,చంద్రశేఖర్ అజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కందుల సమతా ప్రకాష్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన పెంజర్ల యాదయ్య

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే12 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



మహేశ్వరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ పెళ్లిరోజు సందర్భంగా మహేశ్వరం మండల్ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి పెంజర్ల యాదయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కందుల సమతా ప్రకాష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుని ప్రార్థించారు.అలాగే మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్న,లక్ష్మారెడ్డి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉండాలని ఆకాంక్షించారు.

# పోక్సో కేసు నిందితుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిని తక్షణమే అరెస్ట్ చేయాలి

-ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్

తెహల్కా, నిజామాబాద్ :





కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... కేంద్రమంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడు అనడం హాస్యాస్పదం అని ఎమ్మెల్యే ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్ విచారణ పేరిట నిందితుణ్ణి తప్పించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. ఒక మైనర్ బాలికపై డ్రగ్స్, మద్యం ఇచ్చి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు వస్తున్నా, పోలీసులు మూడు నెలల పాటు ఫిర్యాదు తీసుకోకుండా తాత్సారం చేయడం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందని ఆరోపించారు. మీడియాలో వార్తలు వచ్చిన తర్వాతే గత్యంతరం లేక పోలీసులు కేసు నమోదు చేశారని మండిపడ్డారు. పోక్సో చట్టం ప్రకారం మైనర్ బాలిక చెప్పేది వేదం అని, అటువంటి కేసులో బాధితురాలికి రక్షణ కల్పించాల్సింది పోయి.. నిందితుడు ఆమెపైనే తిరిగి 'హనీ ట్రాప్' పేరుతో కేసు పెట్టడం దారుణమని అన్నారు. మైనర్ బాలిక హనీ ట్రాప్ చేస్తుందా? అని ఆయన ప్రశ్నించారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒకటేనని అర్థమవుతోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ లది ఫెవికాల్ బంధం" అని ప్రశాంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. వీరిద్దరూ కలిసి వ్యాపారాలు చేస్తున్నారని, కుంభకోణాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అందుకే ఒక కేంద్ర మంత్రి కొడుకుపై ఇంత పెద్ద నేరం మోపబడినా ప్రభుత్వం మిన్నకుండిపోయిందని, ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా దీనిపై స్పందించకపోవడం వెనుక ఉన్న మర్మమేమిటని ప్రశ్నించారు. పొద్దున లేస్తే కేసీఆర్ కుటుంబం మీద, కేటీఆర్ మీద, హరీష్ రావు మీద విషం చిమ్మే బండి సంజయ్, తన కొడుకు చేసిన నేరంపై ఏం సమాధానం చెబుతారని అడిగారు. ఇతరుల వ్యక్తిగత విషయాలను రాజకీయం చేసే సంజయ్, ఇప్పుడు తన కొడుకుపై వచ్చిన ఈ పోక్సో కేసుపై నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, ఈ కేసులో రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని , బాధితురాలికి ఆమె కుటుంబానికి తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసులు ఇప్పటికైనా ఒత్తిళ్లకు లొంగకుండా చట్టాన్ని గౌరవించాలని, బాధిత మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మదర్ డెయిరీ అభివృద్ధికి కీలక ఒప్పందం.బీర్లఅయిలయ్య కృషి తో మదర్ డెయిరికి భారీ ప్రోత్సహం. పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం,విప్ బీర్ల అయిలయ్య.

యాదాద్రి భువనగిరి.తేహెల్క న్యూస్:




మదర్ డెయిరీ అభివృద్ధి మరియు పాడి రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని నేషనల్ డెయిరీ డెవల ప్మెంట్ బోర్డు చీఙఙదీ మదర్ డెయి రీ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్ట ర్స్‌లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటీ శ్రీహరి,రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యేబీర్ల అయిలయ్య, పశు సంవర్ధక శాఖ కార్యదర్శి ఇలాంబర్తి,మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,డైరెక్టర్లు,అలా గే చీఙఙదీ సంస్థకు చెందినసీనియ ర్ జనరల్ మేనేజర్ డాక్టర్ శ్రీధర్, సౌత్ రీజినల్ హెడ్ ఆర్మీ జకబ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మహే ష్ కుమార్ పాల్గొని విస్తృతంగా చర్చలు జరిపారు. అనంతరం పరస్పర సహకార ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటీ శ్రీహరి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిల య్య ముఖ్య పాత్ర పోషించారు. వారి సమన్వయంతో పాడి రైతుల కు మెరుగై నఅవకాశాలు కల్పించ డం పాల ఉత్పత్తి రంగాన్ని బలో పేతం చేయడం,గ్రామీణ ఆర్థిక వ్య వస్థను మరింత అభివృద్ధి చేయ డం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదిరి నట్లు అధికారులు వెల్ల డించారు. ఈ సందర్భంగా నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు అధికారులు మదర్ డెయిరీ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల చెక్కును మంత్రి వాకి టీ శ్రీహరి,విప్ బీర్ల అయి లయ్య చేతుల మీదుగా మదర్ డెయిరీ ప్రతినిధులకు అందజేశారు.

## గల్ఫ్ వలస కార్మికులు ప్రజలకు అంకితభావం సేవలను కొనసాగిస్తా

-తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాస్ రావు కలసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షైఖ్ చాంద్ పాషా

తెహల్కా, హైదరాబాద్:





సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అంతర్జాతీయ సామాజిక కార్యకర్త, షైఖ్ చాంద్ పాషా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్‌గా ప్రతిష్టాత్మక పదవికి నియమితులైన పీవీ శ్రీనివాస్ రావును కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన చాంద్ పాషా, తన సామాజిక రాజకీయ ప్రయాణంలో పి.వి. శ్రీనివాస్ రావు అందించిన నిరంతర సహాయం ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకున్నారు. తాను 2007 ప్రాంతంలో దుబాయ్ నుంచి తిరిగి వచ్చినప్పుడు, పి.వి. శ్రీనివాస్ రావు రాజ్ న్యూస్‌లో చీఫ్ ఎడిటర్‌గా పనిచేస్తున్న సమయంలో తమ పరిచయం ప్రారంభమైందని తెలిపారు. తన ప్రయాణం గురించి మాట్లాడుతూ, ఆ సమయంలో గల్ఫ్ వలస కార్మికుల సమస్యలు అత్యంత తీవ్రమయ్యాయని, ముఖ్యంగా విదేశాల్లో మరణించిన కార్మికుల మృతదేహాలను భారత్‌కు తీసుకురావడం వంటి అంశాలు పెద్ద సవాలుగా మారాయని అన్నారు. ఆ సమయంలో పి.వి. శ్రీనివాస్ రావు, రాజ్ న్యూస్ మీడియా బృందం గల్ఫ్ సంబంధిత సమస్యలను టెలివిజన్, వార్తల ద్వారా ప్రాధాన్యంగా చూపించి ఎంతో సహకారం అందించారని చెప్పారు. అంతేకాకుండా, తెలంగాణ ఉద్యమ సమయంలో గల్ఫ్ వలస కార్మికుల సమస్యలు ప్రధాన ప్రజా సమస్యగా మారాయని, రాజ్ న్యూస్ టీవీ రిపోర్టర్లు, బ్యూరో సభ్యులు, గ్రౌండ్ లెవల్ జర్నలిస్టులు తన ప్రయత్నాలకు బలమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. వారి సహకారం మీడియా ప్రచారంతో గల్ఫ్ కార్మికుల సమస్యలు తెలంగాణ ఉద్యమంలో ఒక ముఖ్యమైన అంశంగా మారాయని చెప్పారు. కష్టకాలంలో ఎల్లప్పుడూ తనను ప్రోత్సహించి, అండగా నిలిచిన పి.వి. శ్రీనివాస్ రావు కు చాంద్ పాషా కృతజ్ఞతలు తెలిపారు. పి.వి. శ్రీనివాస్ రావు అందించిన ప్రోత్సాహం సహకారంతో గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం సామాజిక సేవల కోసం పనిచేసే పలు ఎన్‌జీఓలను స్థాపించి విస్తరించగలిగానని చాంద్ పాషా పేర్కొన్నారు. పి.వి. శ్రీనివాస్ రావు అంకితభావం ప్రజాసేవను ప్రశంసిస్తూ, అనేక సంవత్సరాల కృషి మరియు నిబద్ధత తర్వాత ఆయనకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ పదవి లభించిందని తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రజలకు మీడియా రంగానికి ఆయన అంకితభావంతో సేవలందిస్తున్నారని చెప్పారు. జగిత్యాలలో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల గురించి మాట్లాడుతూ, సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్‌కు సంబంధించిన రాజకీయ పరిస్థితుల కారణంగా తాను క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నానని చాంద్ పాషా వెల్లడించారు. అయోమయం, భావోద్వేగ ఒత్తిడితో దాదాపు మూడు నెలల పాటు తాను నిర్ణయం తీసుకోలేకపోయానని, చివరికి పూర్తిగా ఆలోచించకుండా రాజీనామా సమర్పించానని తెలిపారు. అయితే, ఈ విషయం తెలుసుకున్న వెంటనే పి.వి. శ్రీనివాస్ రావు వ్యక్తిగతంగా ఫోన్ చేసి కాంగ్రెస్ పార్టీని విడిచి వెళ్లవద్దని సూచించారని చెప్పారు. తనలాంటి నిజాయితీ గల అంకితభావంతో పనిచేసే నాయకులు పార్టీలో కొనసాగాలని, నిజమైన సేవ కట్టుబాటు ఎప్పటికైనా గుర్తింపు పొందుతాయని శ్రీనివాస్ రావు ప్రోత్సహించారని చాంద్ పాషా తెలిపారు. దీనికి అనంతరం చాంద్ పాషా తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విజయ్ భాస్కర్‌ను కలిసి మాట్లాడారని, వారు కూడా పార్టీకి రాజీనామా చేయవద్దని తనను ఒప్పించారని చెప్పారు. గల్ఫ్ వలస కార్మికులు ఎన్‌ఆర్‌ఐలకు సంబంధించిన అంశాలపై తన పని ఎంతో విలువైనదని ప్రశంసిస్తూ, అదే దిశగా కొనసాగాలని సూచించారని తెలిపారు. చివరికి తన రాజీనామా లేఖను ఆమోదించలేదని, తాను కూడా కాంగ్రెస్ పార్టీలోనే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. సమాజం కోసం నిజాయితీగా పనిచేసే వారు అనేక సవాళ్లు మరియు అపార్థాలను ఎదుర్కొంటారని, కానీ చిన్న చిన్న రాజకీయ సమస్యలతో నిరుత్సాహపడకూడదని సీనియర్ నాయకులు తనకు సూచించారని గుర్తు చేసుకున్నారు. వారి మార్గదర్శకత్వంతో ప్రేరణ పొందిన తాను కాంగ్రెస్ పార్టీ దాని ఎన్‌ఆర్‌ఐ విభాగం ద్వారా ప్రజాసేవను కొనసాగించేందుకు మళ్లీ కట్టుబడి ఉన్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచే తనకు మద్దతుగా నిలిచిందని, మీడియా నుంచి కూడా బలమైన సహకారం లభించిందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి నాయకత్వంలో 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ వలస కార్మికుల కుటుంబాల కోసం ?1 లక్ష పరిహార పథకం మరియు ఎన్‌ఆర్‌ఐ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమాలు అనేక గల్ఫ్ వలస కుటుంబాలకు ఉపయోగపడ్డాయని చెప్పారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో బాధిత కుటుంబాలకు ఇచ్చే పరిహారాన్ని ?5 లక్షల వరకు పెంచారని తెలిపారు. అలాగే తాను ప్రస్తుతం మేనిఫెస్టో కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ ప్రజా మరియు ఎన్‌ఆర్‌ఐ సమస్యలపై చురుకుగా పని చేస్తున్నానని పేర్కొన్నారు. అదే సమయంలో స్థానిక రాజకీయ పరిస్థితులు మరియు అపార్థాలు తనను భావోద్వేగంగా బాధించాయని అంగీకరించారు. ఒక సీనియర్ పార్టీ కార్యకర్తగా గ్రామీణ స్థాయిలో పనిచేసే నాయకుల కృషికి సరైన గౌరవం గుర్తింపు లభించాలని తాను భావిస్తున్నానని తెలిపారు. తాను ఎప్పుడూ పదవుల కోసం పనిచేయలేదని, గల్ఫ్ వలస కార్మికులు మరియు సమాజం కోసం చేసిన సేవకు గుర్తింపు మాత్రమే ఆశించానని స్పష్టం చేశారు. చివరిగా చాంద్ పాషా మాట్లాడుతూ, అన్ని నిరాశలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ ఎన్‌ఆర్‌ఐ విభాగంలో మళ్లీ పూర్తిస్థాయిలో చురుకుగా పనిచేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. గతంలో లాగే గల్ఫ్ వలస కార్మికులు ప్రజలకు అదే అంకితభావం నిబద్ధతతో సేవలను కొనసాగిస్తానని చెప్పారు.

# ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలి

**-నిరుద్యోగుల ఆత్మహత్యలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి**

**-ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి డిమాండ్.**

ఎల్.బి.నగర్,మే 12,తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగుల ఆత్మహత్యలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిరుద్యోగ యువతతో కలిసి దిల్ సుఖ్ నగర్ వరకు వారితో పాదయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఖాళీ పోస్టులను భర్తీ



చేసి ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు.మొదటి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ హామీలు అమలు కాలేదని ఆయన విమర్శించారు. అలాగే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించినప్పటికీ దానిపై స్పష్టత లేకపోవడం నిరుద్యోగులను నిరాశకు గురిచేస్తోందన్నారు. అదేవిధంగా జీవో 29 మరియు జీవో 46లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రూప్-1 నియామకాల్లో చోటుచేసుకున్న అనుమానాలపై సిట్ ఎంక్వయిరీ నిర్వహించి పారదర్శకంగా విచారణ చేపట్టాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,రమణారెడ్డి, శైలజ,గండి సన్నీ యాదవ్,ప్రతీక్,శివరాం, విక్కీ,సమ్ము రాము,ప్రదీప్,రవీందర్ రెడ్డి మరియు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

# నాగోల్ లో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**-14వ, వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న**

**-ముద్దగౌని లక్ష్మీప్రసన్న గౌడ్.**

ఎల్.బి.నగర్,నాగోల్, మే 12,తేహేల్కాన్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్

హనుమాన్ జయంతి సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధిలోని రామాలయం దేవాలయం నందు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్, ముద్దగౌని మనీష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు



తెలియజేస్తూ, ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కోలన్ కుటుంబ సభ్యులు బి.ఆర్.ఎస్ యువ నాయకుడు రామాలయం డైరెక్టర్ చంద్రశేఖర్ అజాద్, కోలన్ నరసింహ గౌడ్, నాగోల్ సుధాకర్ చారి, కట్ట ఈశ్వరయ్య గౌడ్, బద్దం ధనరాజ్ గౌడ్, బద్దం సంతోష్ గౌడ్, అనంతుల శ్రీనివాస్ రెడ్డి,బద్దం ప్రదీప్ గౌడ్, చింతల మహేందర్ యాదవ్, కంది గంటి ఎటేష్ గౌడ్, బద్దం ప్రసాద్ గౌడ్,బద్దం రవీందర్ గౌడ్, బద్దం నరేందర్ గౌడ్, బద్దం శ్రీధర్ గౌడ్, రావుల రంజిత్ గౌడ్, బి.మల్లేష్ యాదవ్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# హరిత మంత్రాలయంగా తీర్చిదిద్దుతాం







**- పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు**

**-ముందుకు వచ్చిన దాత పీవీ బద్రినాథ్ రావు**

**-రూ. 15 లక్షలతో పనులకు శ్రీకారం చుట్టిన పీఠాధిపతి**

మంత్రాలయం తెహెల్కా న్యూస్ , (మే 12)

దక్షిణ భారత దేశంలో రెండవ తిరుపతి గా పేరు గాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి వెలసిన మంత్రాలయంను హరిత మంత్రాలయంగా తీర్చిదిద్దుతామని మఠం పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థులు స్వామిజీ అన్నారు. మంగళవారం పాణ్యం కు చెందిన ఉజ్వల వేద బృందావన్ అధినేత పీవీ బద్రినాథ్ రావు అనే దాత రూ. 15 లక్షల ఖర్చుతో స్థానిక డీవీజీ అతిథి గృహం వద్ద హైవై రోడ్డు లో డివైడర్ మధ్యలో ఉన్న మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసే పనులకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శ్రీ కారం చుట్టారు. మంత్రాలయం పట్టణంతో పాటు, శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అతిథి గృహాలు, తులసి వనం, గోశాల, బృందావనం గార్డెన్, సుశమీంద్రతీర్థుల పార్క్, గురు నివాస్, ప్రధాన రహదారుల్లో మొక్కలు నాటడం, వాటిని సంరక్షణించడం, పెంచే బాధ్యత పీవీ బద్రినాథ్ రావు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులకు ఉజ్వల వేద బృందావన్ సంస్థ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ట్యాంకర్లకు పూజలు చేసి మొక్కలకు నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు మాట్లాడుతూ... దర్శనం కోసం వచ్చే భక్తులకు, గ్రామస్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం, సుందర, స్వచ్ఛ, హరిత మంత్రాలయంగా తీర్చిదిద్దుతామని అన్నారు. మూడు నెలల్లో మంత్రాలయం పచ్చదనం సంతరించుకుంటుందని అన్నారు. లక్షల్లో ఖర్చు చేసేందుకు ఉజ్వల వేద బృందావన్ అధినేత పీవీ బద్రినాథ్ రావు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, అనేక అభివృద్ధి పనులకు దాతలు ముందుకు వస్తున్నారని తెలిపారు. దాత బద్రినాథ్ రావు కు శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ ఆచార్, ప్రసన్న ఆచార్,ఏఏవో మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్ కే శ్రీనివాస్ రావు, సురేష్ కోణాపూర్, వెంకటేష్ జోషి, సుకుమార్, అబోడే త్రీస్టార్ హోటల్ మేనేజర్ రజనీకాంత్, కెనరా బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున, అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, ట్రాన్స్ కో ఏఈ గోవిందు, ఎంఈవో రాఘన్న, శ్రీనివాసులు, అలీ, రాజు, హజ్మత్ వలి, ద్వారపాలక అనంత స్వామి, ప్రకాష్ ఆచార్, నీలకంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) ను రద్దు చేయాలి


**-బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి.**

**- మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్.**

తెహెల్కా న్యూస్ , (మే 12):

నీట్-యుజి 2026 పేపర్ లీకేజీ ఘటనను నిరసిస్తూ తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని RTC ఎక్స్ రోడ్డు వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని, నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ... "నీట్ పేపర్ లీకేజీ అనేది దురదృష్టకరం మరియు బాధాకరం. లక్షలాది విద్యార్థులు, తల్లిదండ్రుల డాక్టర్ కావాలనే కలలు ఈ లీకేజీతో కృంగిపోయాయి. కష్టపడి చదువుకున్న అర్హులైన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అయింది. అర్హత లేని వ్యక్తులు డాక్టర్లు అయితే దేశానికి ఎలాంటి సేవలు అందించగలరు?" అని ప్రశ్నించారు. నీట్





పేపర్ లీకేజీ వ్యవహారంలో నిర్వహించిన ఏజెన్సీ చీఫ్ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ను పూర్తిగా రద్దు చేయాలి. బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణం రాజీనామా చేయాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్టాలు రూపొందించాలి. పేపర్ లీకేజీ చేసిన వారికి ఉరి శిక్ష విధించేలా చట్టాలను సవరించాలి. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు రాసే పరీక్షలను ఒక్క ఏజెన్సీ చేతుల్లో పెట్టడం సరైన పద్ధతి కాదు, కేంద్రానికి నిర్వహించే శక్తి లేనప్పుడు, రాష్ట్రాలకు అధికారాలు ఇవ్వాలి. సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపి, లీకేజీలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ కఠినంగా శిక్షించాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఈ సంఘటనపై స్పందించి విద్యార్థులకు భరోసా కల్పించాలి. "గతంలో మహబూబ్‌నగర్ రైలు ప్రమాదం సందర్భంగా రైల్వే మంత్రి రాజీనామా చేశారు. అదే విధంగా ఈ లీకేజీకి బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి" అని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, నందగోపాల్, సాయి, సతీష్, ప్రవీణ్, హరి శంకర్, వినయ్, వినోద్ మరియు తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన అద్విక్

**-బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న**

**-ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.**



ఎల్.బి.నగర్,మే 12,తేహేల్కాన్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేజ్-2 నందు నిన్న రాత్రి జరిగిన వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి కామినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాలుడు అద్విక్‌ను ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న సుధీర్ రెడ్డి,మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్య సిబ్బందికి సూచించారు. అద్విక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, బాలుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అలాగే నియోజకవర్గంలో వీధి కుక్కల సమస్యపై సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ఘనంగా హనుమాన్ జయంతి



మంత్రాలయం, మే 12,(మంత్రాలయం తెహెల్కా న్యూస్ :

నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా పాత ఊరులోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి రాఘవేంద్ర కూడలి మీదుగా ఉత్సవ మూర్తి శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పల్లకిలో ఉంచి భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలతో మంత్రాలయం పురవీదుల మీదుగా కొండాపురం ఆంజనేయ స్వామి దేవాలయం వరకు భారీ శోభ యాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కొండాపురం ఆంజనేయ స్వామికి ఆకు పూజ, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు చేశారు. ఆలయం చుట్టూ స్వామి విగ్రహాన్ని పల్లకి లో ఊరేగించారు. గ్రామ ప్రజలు, భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆలయ సిబ్బంది ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గంగపుత్ర సంఘం అధ్యక్షులు హండే శాంతయ్య, హండే హనూమంతు, హండే గోపాల్ , గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 2.78 కోట్లు

**-శ్రీమఠ మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు**



మంత్రాలయం,మే 12,(తెహెల్కా న్యూస్ )

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఏప్రిల్ ,మే నెల 20 రోజుల హుండీ ఆదాయం రూ. 2,78,19,526లు సమకూరినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు మంగళవారం వెల్లడించారు. బంగారం 15.10 గ్రాములు , వెండి 751 గ్రాములను భక్తులు కానుకలుగా హుండీ లో సమర్పించుకున్నారని మేనేజర్ తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఐదుగురు దుర్మరణం

మే 12 తెహెల్కా:

జహీరాబాద్ బీదర్ సరిహద్దు కర్ణాటకలోని బీదర్ జిల్లాలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జహీరాబాద్- బీదర్ రహదారిపై కర్ణాటకకు చెందిన ఆర్టీసీ బస్సు బైక్కు ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఐదుగురు మృతి చెందారు. మృతుల్లో తెలంగాణలోని జహీరాబాద్ మిర్జాపూర్(బి)కి చెందిన ఇద్దరు యువకులు ఉన్నట్టు గుర్తించారు బస్సులోని 10 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి క్షతగాత్రులను బీదర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





-భక్తిశ్రద్ధలతో ముగిసిన మాల విరమణ..
- కాషాయవనంగా మారిన ఇల్లందకుంట దేవస్థానం..

మే 12 తెహల్కా:

అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట లో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. సోమవారం రాత్రి హనుమాన్ భక్తులు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని, హనుమాన్ స్వాములు మాలవిరమణకు రావడంతో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం ఒక్కసారిగా కాషాయవనంగా మారింది. సోమవారం రాత్రి 12 గంటల నుండి మంగళవారం మధ్యాహ్నం వరకు హనుమాన్ మాల దీక్ష విరమణ కార్యక్రమం వేద బ్రాహ్మణుల, గోత్రనామాలతో, హనుమత్ మంత్రాన్ని ఉచ్చరిస్తూ, శ్రీరామ నామాన్ని జపిస్తూ, ఇరుముడితో సీతారామచంద్రస్వామిని టెంకాయ కొట్టి, మొక్కులు చెల్లించుకుని, బ్రాహ్మణ సన్నిధానంలో హనుమాన్ స్వాములు మాల దీక్ష విరమణను చేశారు. అనంతరం స్వాములు మాట్లాడుతూ.. హనుమాన్ మాల ధారణ 41,21,11 రోజులు ధరించడం జరుగుతుందని, నిత్యం శ్రీరామా జపంతో, హనుమాన్ ఆరాధనతో, భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, తీర్థయాత్రలు చేసి, కాషాయ వస్త్రధారణతో, కఠిన నియమాలతో, దైవ సన్నిధిలో నిత్య పూజలో హనుమాన్ ఆరాధించడంతో,హనుమాన్ ఆశీస్సులతో మనసులో కోరికలు నెరవేరుతాయి అన్నారు. ఆలయ అధికారులు హనుమాన్ స్వాముల సౌకర్యార్థం నీటి వసతిని, పుష్కరిణి,విద్యుత్ లైట్లు, మాలా విరమణ కై దర్శనం ఏర్పాట్లు, ప్రసాదాల ఏర్పాటు, స్వామివారికి తలనీలాల సమర్పణ, మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాట్లను పెద్ద ఎత్తున చేపట్టారు. హనుమాన్ స్వాములకు దాతలు ఆలయ సన్నిధానంలో అన్నప్రసాదాలను అందజేశారు. ఇల్లందకుంట దేవస్థానంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి,ఆలయ కమిటీ సభ్యులకు, ఆలయ అధికారులకు, సిబ్బందికి హనుమాన్ స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కామారెడ్డిలో మరోబస్టాండ్ ఏర్పాటు చేయాలనీ రవాణా శాఖ మంత్రి కి వినతి

మే 12 తెహల్కా:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైవే ఢ ఎక్స్ ప్రెస్ ప్రత్యేక బస్టాండ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కువినతిపత్రం అందజేశారు.మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటు విషయంలో రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా టిఎస్ఆర్టీసీ ఎండి, కామారెడ్డి జిల్లా కలెక్టర్ బస్టాండ్ ఏర్పాటు సాధ్యసాధ్యాలు, స్థలం కేటాయించాలని మంత్రి ఆదేశించారు. కామారెడ్డి జిల్లా కేంద్రం ఉత్తర తెలంగాణలో ప్రముఖ పట్టణంగా విస్తరిస్తుందని పలు విషయాలు మంత్రి పొన్నం దృష్టికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తీసుకొచ్చారు. ప్రస్తుతం కామారెడ్డి పట్టణం లక్ష జనాభాకు పైగా ఉందని, ప్రస్తుతం పట్టణం నలువైపులా విస్తరిస్తుందని



పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కొత్త బస్టాండ్ విస్తీర్ణం తక్కువగా ఉండటం వల్ల రాకపోకలకు ఇబ్బందులు తలేత్తుతున్నాయి. మరోవైపు 44వ జాతీయ రహదారి విస్తరణ జరగడంతో ఆర్మూర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నాగ్ పూర్, కోరుట్ల, మెట్ పల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు కామారెడ్డి పట్టణంలోకి రావడం లేదు. నాన్ స్టాఫ్ బస్సుల కారణంగా కామారెడ్డికి రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి 44వ జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ పరంగా, ఆర్టీసీకి అనుకూలంగా భూమి ఉన్నందున అ స్థలంను కేటాయించి నాన్ స్టాఫ్ బస్టాండ్ కానీ హైవే బస్టాండ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరుచున్నాము. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో కీలకమైన కామారెడ్డి నుంచి రాకపోకలు కొనసాగించేలా హైవే బస్టాండ్ ఏర్పాటు చేయాలనీ కోరుచున్నాము. దీని కారణంగా ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు రాకపోకలు సాఫీగా జరిగే అవకాశం ఉంటుందని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. మంత్రిని కలిసిన వారిలో అడ్లూర్ కౌన్సిల తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోళ్ల వేగవంతంపై ప్రత్యేక దృష్టి

-అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలతో సమస్యల పరిష్కారం

మే 12 తెహల్కా:

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, ప్యాక్స్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడానికి, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఇతర సిబ్బంది తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలు



చేస్తూ, కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రైతుల నుండి తూకం వేసి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి షర్ఫుద్దీన్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి,



నూకలమర్రి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజం మంగళవారం తనిఖీ చేశారు. అలాగే మిగతా మండలాల ప్రత్యేక అధికారులు, మండలాల తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు.

# తుది దశలో ఉన్న భవనాలు, పనులు వేగంగా పూర్తి చేయాలి

-పూర్తి అయిన పనులను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి
-విద్యాశాఖ వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

మే 12 తెహల్కా:

టీజీఈడబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టి తుది దశలో ఉన్న భవనాలు, పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు (ఏఏపీసీ), నాబార్డ్, ఎన్ఆర్ఈజీఎస్, సమగ్ర శిక్ష కింద జిల్లాలోని వివిధ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ భవనాలు, అలాగే అదనపు తరగతి గదులు, ఇంకుడు గుంతలు, మేజర్, మైనర్ మరమ్మత్తు పనులు అంగన్వాడి కేంద్రాలు, టాయిలెట్ల నిర్మాణాలపై టీజీఈ డబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, జిల్లా విద్యాధికారి, ఆయా శాఖల ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా మండలాల వారీగా చేపట్టిన పనులు, పురోగతిపై ఆయా మండల విద్యాధికారులు, ఏఈలతో సుదీర్ఘ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద విద్యాశాఖ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు ఆయా కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.టీజీఈడబ్ల్యూఐడీసీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టి పూర్తయిన అదనపు తరగతి భవనాలు, ఇంకుడు గుంతలు, మేజర్ మైనర్ పనులు జిల్లాలో 21 పూర్తి అయ్యాయని, వాటిని ఈ విద్యా శాఖ వారోత్సవాల్లో పండుగ వాతావరణంలో ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే నూతన భవనాలు, పనులకు శంకుస్థాపన చేయాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలు, టాయిలెట్లు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి



చేయాలని, అన్ని సౌకర్యాలు పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా పనులు తనిఖీ చేయాలని సూచించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేసి.. రానున్న విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.సమీక్షలో పంచాయతీ రాజ్ ఎస్ఈ గిరీష్ బాబు, టీజీఈ డబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.


బంగారం ధరలు

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,53,980 | 10gms |
| 22 kt | ₹ | 1,41,150 | 10gms |
| SILVER | ₹ | 3,00,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888


# బండి సంజయ్ రాజీనామా చేయాలి

-దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్



మే 12 తెహల్కా:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తమ పదవికి రాజీనామా చేయాలని మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండలో మండల కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఆయన కొడుకు బండి భగీరథ్ ను పోక్సో కేసులో అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశ బోయిన శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్, సర్పంచులు ఐరేని నర్సయ్య, నత్తి సంజీవ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, దోమకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, పోగులు సాయిలు, మండల నాయకులు నర్సారెడ్డి, శంకర్ రెడ్డి, సిద్ధారెడ్డి, నల్లపు శ్రీనివాస్, కొండ ఆంజనేయులు, నయీమ్, సుధాకర్, మల్లేశం, రాజు, నరేష్, ఈశ్వర్ గౌడ్, నర్సింలు, నరేష్ రెడ్డి, మమ్మద్, బాల్ రాజు, బత్తిని సిద్ధరాములు, కలీం, పెంటయ్య, సాకలి నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ నింజ్ భూములపై హైకోర్టు ఆదేశాలు అమలు చేయాలి



మే 12 తెహల్కా:

నింజ్ (NIMZ) పరిధిలోని రైతులకు వాస్తవ మార్కెట్ ధరల ఆధారంగా నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ మంగళవారం ప్రజావాణిలో ఆర్డీవో దేవుజాకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి రాంచందర్ మాట్లాడుతూ భూసేకరణ విషయంలో హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను (W.P. No. 14183/2026) చేశారు రైతులతో చర్చలు పూర్తయ్యే వరకు ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టవద్దని కోరారు.

# అనసూయ మాత సంస్మరణ సభ

మే 12 తెహల్కా:



ఝరాసంగం మండలం బర్దిపూర్ లోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మాతృమూర్తి అనసూయ మాత సంస్మరణ సభను ఈ నెల 13న నిర్వహిస్తున్నట్లు దత్తగిరి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అల్లాడి వీరేశం తెలిపారు సభకు వివిధ రాష్ట్రాలకు చెందిన పీఠాధిపతులు మంత్రులు ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు సభ ఏర్పాట్లు ఇప్పటికే ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# విద్యా వారోత్సవాలతో ఒరిగేదేమీ లేదు నిధుల ఖర్చు తప్ప

**-జాతీయ అవార్డు గ్రహీత డా. విజయ్ కుమార్**

తెహల్కా, హైదరాబాద్:
పిఎంశ్రీ స్కూల్, కేజీబీవీ స్కూల్స్ లో విద్యాశాఖ తలపెట్టిన విద్యా వారోత్సవాలతో విద్యార్థులకు ఒనగూరే లాభం శూన్యం అని జాతీయ అవార్డు గ్రహీత డా. విజయ్ కుమార్ అన్నారు.
కేంద్రం నిధులు ఇస్తుంది. గదా ప్రోగ్రామ్స్ చేయడం తప్ప నిజంగా సర్కార్ బడుల్లో చదివే విద్యార్థులకు ఏ రకంగా లాభం చేకూరుతుంది అనేది ప్రభుత్వ అధికారులే తెలియాలి. ఉచిత విద్య, నిర్బంధ విద్య సమాజంలో ఉన్న ప్రతిఒక్కరికి అందాలంటే ఆర్థిక అంతరాలు లేకుండా అన్ని బడులను ప్రభుత్వం నిర్వహించాలి. ప్రతి బడిలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను బోధనేతర సిబ్బందిని ఉండేలా చర్యలు తీసుకోవాలి. వారోత్సవాల సందర్భంగా జరిగే కార్యక్రమాలు ఆటలు, పాటలు సాంకేతిక పరిజ్ఞానం సాంస్కృతిక కార్యక్రమాలు జరగటానికి ఆయా రంగాల నిపుణులు అవసరం .మరి ఏబడిలో కూడా డాన్స్ మాస్టర్లు గానీ, ఒకేషనల్ టీచర్ గానీ కంప్యూటర్ శిక్షకుడు గానీ ఉన్న దాఖలాలు శూన్యం .పాఠశాల నడుస్తున్న సమయం లో పాఠాలు చెప్పనీయక బోధనేతర పనులకి ఉపాధ్యాయులను బాధ్యులను చేసి సెలవుల్లో ఈ లాంటి కార్యక్రమాల వల్ల నిజంగా విద్యార్థులకు ఒరిగి ప్రయోజనం కన్నా మానసిక ఆరోగ్యం చెడిపోవడానికి కారణమే ఔతుందని ఆరోపించారు.

# ఎస్సీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి కోసం నామినేషన్



మే 12 తెహల్కా:
మంగళవారం మెదక్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్ష పదవి కోసం చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామానికి చెందిన ముత్తిగళ్ళ రామచంద్రం నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సమావేశానికి టిపిసిసి ఎస్సీ సెల్ బందేల్లి రాజా భద్రయ్య, హాజరు కావడం జరిగింది. అదేవిధంగా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్ మల్సప్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్దన్, చిన్నశంకరంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కాడి కళ్ళ మల్లేశం,కర్నే సాయిలు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, గడ్డం ప్రభాకర్, జిల్లాకు సంబంధించిన సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# హనుమాన్ జయంతి వేడుకలు

**- దేవాలయంలో ప్రత్యేక పూజలు యజ్ఞశీ హోమం**



మే 12 తెహల్కా:
చిన్న శంకరంపేట మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ఆలయాలలో హనుమాన్ నామస్మరణతో మార్మోగింది. ఆలయ పూజారి సంతోష్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు యజ్ఞ హోమాలు ఘనంగా జరిగాయి. అభయాంజనేయ స్వామి హనుమాన్ ఆలయం చుట్టూ కాషాయ తోరణాలతో కనుల విందుగా కనిపించింది. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమయజ్ఞలు,పంచామృత అభిషేకం, చందనోత్సవం, ఆకు పూజలు వంటి కార్యక్రమాలు ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ భజనలు ఆటపాటలతో భక్తుల మధ్య మార్మోగింది. హోమంపై కోడూరి శ్రీనివాస్ గౌడ్ దంపతులు, బెజగం రాజు దంపతులు, దర్జీ రమేష్ దంపతులు, శ్రీధర్ దంపతులు, శశిధర్లు కూర్చున్నారు. ఈ ఉత్సవాలకు అన్నదాన కార్యక్రమం వద్ద వెంకట రాములు ఉత్సవం కార్యక్రమాలు జరిపించారు. ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో వనం నర్సింలు, లచ్చుల్ సెట్, మేడి గణేష్, శాంతరాం, దాసు, మల్లికార్జున్, తదితరులు ఉన్నారు.

# ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**మూడు రోజుల పాటు ఉత్సవాల నిర్వహణ.**
**జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.**

మే 12 తెహల్కా:
ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, మూడు రోజుల పాటు ఉత్సవ కార్యక్రమాలు జరగనున్నాయని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఉత్సవాల షెడ్యూల్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలను, ప్రతిబింబించేలా ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలను అత్యంత



వైభవోపేతంగా ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో, జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్. బాలికల పాఠశాలలో మే 20,21,22వ తేదీలలో మూడు రోజులపాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్, గిరిజన నృత్యాలు, కవి సమ్మేళనం పలు అంశాలలో ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఉత్సవాలు నిర్వహించే వేదికలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా చూడాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, వంటి అంశాలలో ఎలాంటి లోటుపాట్లు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో సామాజిక పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై సమగ్ర విచారణ జరపాలి

**-ఏఐఎఫ్‌టీయూ న్యూ డిమాండ్**

మే 12 తెహల్కా:
సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మంజూరైనటువంటి సామాజిక పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్ లపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎఫ్ టు యు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్స్ సోమశెట్టి దశరథం సిరిసిల్లలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో డిమాండ్ చేసినారు అర్హులైన పేద ప్రజలు ఎన్నిసార్లు ఇందిరమ్మ ఇళ్ల కోసం సామాజిక పెన్షన్ల కోసం దరఖాస్తు చేసిన అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన మంజూరి కాకపోగా అనర్హులకు మాత్రం మంజూరి అవుతున్నవి




శాంతినగర్ లోని పీసుక కనుకవ్వ భర్త సిరిసిల్ల మానేరు డ్యామ్ లో పడి ఆరు సంవత్సరాల క్రితం చనిపోగా కనీసం ఆమెకు వితంతు పెన్షన్ కూడా రాలేదు ఇంకా అనేకమందికి పెన్షన్లు ఇండ్లు రాక అద్దె ఇళ్లలో ఉంటూ నానా అవస్థలు పడుతున్నారని సిరిసిల్ల మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి డ్యూటీలో చూపిస్తున్న అలసత్వం ఇలా సామాన్యులకు సంక్షేమ పథకాలు అందకుండా పోతు ఉన్నాయని మున్సిపల్ అధికారుల వద్ద అనవసర సిబ్బంది మరియు రాజకీయ పార్టీ నాయకుల ఇళ్లలో పనుల కోసం మున్సిపల్ సిబ్బందిని ఉపయోగిస్తున్నారని ఆరోపించినారు ఇంకా అనేక మున్సిపల్ అభివృద్ధి పనులలో అక్రమాలు జరిగినాయి అని ఆరోపించినారు ఇంకా ఈ కార్యక్రమంలో గుజ్జ దేవదాస్ సలేంద్రి ఎల్లయ్య రేరా సంధ్య పీసుక కనకవ్వ గర్దాస్ శ్రీనివాస్ బాలరాజులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి వెంటనే సస్పెండ్ చేయాలి

**-పోక్సో కేసు నమోదుఐన బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి.**
**-బాధిత మైనర్ బాలికకు వెంటనే న్యాయం చేయాలి.**

మే 12 తెహల్కా:
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ మీద మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ ఈరోజు వరకు భగీరథను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తూ,బండిని కాపాడే ప్రయత్నం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ,బండి సంజయ్ ని కేంద్ర మంత్రి పదవి నుండి సస్పెండ్ చేయాలని, బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మండలపల్లి ఎక్స్ రోడ్లు లో, జాతీయ రహదారి మీద బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్బంగా బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ 17 ఏళ్ల బాలికపై ఇంతటి దారుణం జరిగితే, మూడు నెలల నుండి బాధితురాలి కుటుంబం ఎఫ్ఐఆర్ నమోదు చేయించడానికి పోలీసు స్టేషన్ల చుట్టూ



తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? పోక్సో కేసుల్లో పేద ప్రజలకు ఒక న్యాయం,నేతల కుటుంబాలకు మరో న్యాయమా? "బేటీ బచావో" అనేది కేవలం బీజేపీ నినాదమేనా, లేక నిజంగా బాధితురాలికి న్యాయం జరుగుతుందా ప్రధాని నరేంద్ర మోదీ బాధితురాలికి అండగా నిలవాల్సింది పోయి... మీ కాంగ్రెస్ పాలనలో బాధిత మైనర్ బాలికపైనే రివర్స్ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం రాహుల్ గాంధీ అనీ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్



నియోజకవర్గ నాయకులు సోయ్యం విరభద్రం, నాయకపోడు సంఘం రాష్ట్ర నాయకులు రావుల శ్రీనివాసరావు, సర్పంచ్ యాట్ల రామదాసు,వార్డు సభ్యులు దారా రాము,మాజీ మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ మాజీ యూత్ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు,మాజీ మండల యూత్ అధ్యక్షులు మండవ సత్య,పండు,నాయకులు అబ్దుల్ జిన్నా,చీకటి రామయ్య,మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య,వెలుగోటి మహేష్,మండల యాదవ సంఘం నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు,పాకనాటి శ్రీనివాసరావు,వల్లెపు నాగేశ్వరావు,సున్నం శ్రీనివాసరావు,కొండ్రముచ్చు నాగరాజు, వీర సత్యనారాయణ,గుత్తి శ్రీనివాసరావు,పాకనాటి శ్రీనివాసరావు,దేరంగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: సీఐటీయూ ధర్నా

మే 12 తెహల్కా:
దమ్మపేట:-డిమాండ్స్ డే సందర్భంగా బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సి ఐ టి యు మండల కమిటీ అద్వర్యం లో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మిక వర్గం ప్రాణాలర్పించి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం సవరించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్ లను తెచ్చిందని, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాలు తర్వాత అమలు చేయటానికి కంకణం




కట్టుకుందని అన్నారు. కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చే.నూతన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని. ఉద్యోగ భద్రత కల్పించాలని 8 గంటల పని దినాలు అమలు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని. ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ సౌకర్యం కల్పించాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించి 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని. ఇల్లు లేని అసంఘటిత రంగ కార్మికులకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు విజయలక్ష్మి కార్తీక్ యుగంధర్ సత్యవతి ఈశ్వరమ్మ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎగిరే పావురమా అనే పాటను ఆవిష్కరించిన ఎస్సై దికొండా రమేష్




మే 12 తెహల్కా:
ఓదెల మండలం గుంపుల గ్రామంలో కర్రు సుదర్శన్ రచించిన "ఎగిరే పావురమా" అనే సామాజిక సందేశాత్మక పాటను పోత్కపల్లి ఎస్ఐ రమేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ పాటను ప్రముఖ గాయకుడు గర్జన ఆలపించగా, విల్సన్ సంగీతాన్ని అందించారు. సమాజంలో పెరుగుతున్న కుల వివక్ష, అక్రమ సంబంధాల కారణంగా జరుగుతున్న హత్యలు, యువత చెడు మార్గంలో నడవడం, కుట్రలతో ప్రపంచ యుద్ధ పరిస్థితులు వంటి అనేక సమకాలీన అంశాలను ఈ పాటలో ప్రతిబింబించారు. శాంతి, మానవత్వం మరియు ప్రేమకు ప్రతీకగా పావురాన్ని దూతగా తీసుకొని సమాజానికి బలమైన సందేశాన్ని రచయిత కర్రు సుదర్శన్ అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ సమాజంలో చైతన్యం కలిగించే ఇలాంటి పాటలు



మరింత రావాలని కోరారు. గ్రామ సర్పంచ్ సమ్మక్కతో కలిసి రచయిత సుదర్శన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇంకా మంచి సామాజిక అవగాహన కలిగించే పాటలు రాయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాకేష్ వర్మ, జీపీఓ సదయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోహ్లీని అప్రతిష్ఠపాలు చేసేందుకు భారీ కుట్ర .. జర్మన్ మోడల్ లిజ్‌లాజ్ సంచలన నిజాలు!

**- కోహ్లీ తన ఫొటోకు లైక్ కొట్టిన తర్వాత కొందరు జర్నలిస్టులు తనను సంప్రదించారన్న లిజ్‌లాజ్**

**- భారీగా డబ్బు కూడా ఆఫర్ చేశారన్న లిజ్‌లాజ్**



కోహ్లీ తన ఇన్‌స్టా ఫొటోకు లైక్ కొట్టిన తర్వాత తనను కొందరు జర్నలిస్టులు సంప్రదించారని జర్మన్ మోడల్, సింగర్ లిజ్‌లాజ్ బాంబు పేల్చింది. కోహ్లీ ప్రతిష్ఠను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేయాలని, అతను తనకు పర్సనల్ మెసేజ్‌లు చేస్తున్నట్లు అబద్ధాలు చెప్పాలని వారు కోరారని వెల్లడించింది. ఇందుకు గానూ ఆమెకు భారీగా డబ్బు కూడా ఆఫర్ చేశారట. అయితే విరాట్ పట్ల ఉన్న గౌరవం,తన విలువలకు కట్టుబడి ఆ ఆఫర్లను తాను తిరస్కరించానని ఆమె స్పష్టం చేసింది. డబ్బు కోసం ఒక వ్యక్తి జీవితాన్ని నాశనం చేయడం తన వల్ల కాదని ఆమె తన ఇంటర్వ్యూలో తెగేసి చెప్పింది. లిజ్‌లాజ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా షేర్ అవుతున్నాయి. విరాట్ కోహ్లీని టార్గెట్ చేసేందుకు కొంతమంది ఎంత నీచానికి ఒడిగడుతున్నారో ఈ ఘటన ద్వారా అర్థమవుతోందని కోహ్లీ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ఒక అంతర్జాతీయ స్థాయి ఆటగాడిపై ఇలాంటి పెయిడ్ క్యాంపెయిన్స్ నిర్వహించడం సిగ్గుచేటని క్రికెట్ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. జర్మనీకి చెందిన లిజ్‌లాజ్ (అసలు పేరు జెన్నిఫర్) కేవలం మోడల్ మాత్రమే కాదు, ఆమె ఎంతో ప్రతిభావంతురాలు. ఆమె సైకాలజీలో మాస్టర్స్ పూర్తి చేసింది. జర్మన్, డచ్, ఫ్రెంచ్ వంటి ఐదు భాషల్లో పట్టున్న ఆమెకు భారతీయ సంస్కృతి అన్నా, ఆహారం అన్నా చాలా ఇష్టం. ముఖ్యంగా విరాట్ కోహ్లీకి, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఆమె పెద్ద అభిమాని. ఈ వివాదం తర్వాత కూడా ఆమె ఆర్‌సీబీ జెర్సీ ధరించి కోహ్లీకి మద్దతు తెలుపుతూ పోస్టులు చేయడం విశేషం.

# సొంతగడ్డపై బంగ్లాదేశ్ పులే... తొలి టెస్టులో పాకిస్థాన్ ఘోర పరాజయం

**- తొలి టెస్టులో పాకిస్థాన్‌పై 104 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ విజయం**

**- ఐదు వికెట్లతో చెలరేగిన బంగ్లా పేసర్ నహీద్ రాణా**

**- పాక్‌పై బంగ్లాదేశ్‌కు ఇది వరుసగా మూడో టెస్టు గెలుపు**

**- 268 పరుగుల లక్ష్య ఛేదనలో 163 పరుగులకే కుప్పకూలిన పాకిస్థాన్**

**- అరంగేట్ర బ్యాటర్ అబ్దుల్లా ఫజల్ పోరాటం వృథా**




బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు సొంతగడ్డపై పులి అని నిరూపించుకుంది. మీర్‌పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 104 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. యువ పేసర్ నహీద్ రాణా అద్భుతమైన బౌలింగ్‌తో ఐదు వికెట్లు పడగొట్టి బంగ్లా గెలుపులో కీలక పాత్ర పోషించాడు. పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్‌కు ఇది వరుసగా మూడో టెస్టు విజయం కాగా, స్వదేశంలో తొలి గెలుపు కావడం విశేషం. ఈ విజయంతో బంగ్లాదేశ్ సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. 268 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్, చివరి రోజు ఆట ముగిసే సమయానికి 163 పరుగులకే కుప్పకూలింది. ఐదో రోజు ఆట చివరి సెషన్‌లోకి ప్రవేశించేసరికి మ్యాచ్ ఉత్కంఠగా మారింది. పాకిస్థాన్ విజయానికి 152 పరుగులు అవసరం కాగా, చేతిలో ఏడు వికెట్లు ఉన్నాయి. ఈ దశలో అరంగేట్ర ఆటగాడు అబ్దుల్లా ఫజల్ (66) అద్భుతమైన పోరాట పటిమ కనబరిచాడు. సల్మాన్ అలీ అఘాతో కలిసి నాలుగో వికెట్‌కు 48 పరుగులు జోడించి పాక్ శిబిరంలో ఆశలు రేపాడు. అయితే, టీ విరామం తర్వాత స్పిన్నర్ తైజుల్ ఇస్లాం ఈ జోడీని విడదీశాడు. ఫజల్‌ను ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఫజల్ ఔటైన వెంటనే పాక్ బ్యాటింగ్ ఆర్డర్ పేకమేడలా కూలింది. మరో ఎండ్‌లో పేసర్ నహీద్ రాణా నిప్పులు చెరిగే బంతులతో విజృంభించాడు. సాద్ షకీల్, మహమ్మద్ రిజ్వాన్, నోమాన్ అలీ, షాహీన్ అఫ్రిది వికెట్లను వరుసగా పడగొట్టి పాక్ పతనాన్ని శాసించాడు. ముఖ్యంగా, రిజ్వాన్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన తీరు మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. అంతకుముందు, బంగ్లాదేశ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో (87) కీలక ఇన్నింగ్స్ ఆడటంతో 240/9 వద్ద డిక్లేర్ చేసి పాకిస్థాన్‌కు సవాలు విసిరే లక్ష్యాన్ని నిర్దేశించింది. పాక్ తరఫున అరంగేట్రంలోనే రెండు ఇన్నింగ్స్‌లలోనూ హాఫ్ సెంచరీలు చేసిన ఆరో బ్యాటర్‌గా అబ్దుల్లా ఫజల్ రికార్డు సృష్టించినా, జట్టును గెలిపించలేకపోయాడు.

# వార్ - వర్రీస్ మదుపరి బెదిరెన్



భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు సోమవారం భారీగా నష్టపోయాయి. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పంద ప్రయత్నాలు మరోమారు విఫలమవడంతో ముడి చమురు ధర ఒకదశలో 105 డాలర్లకు ఎగబాకడం ఇందుకు ప్రధాన కారణం. అలాగే, ఈ యుద్ధ సంక్షోభ కాలంలో విదేశీ మారక (ఫారెక్స్) నిల్వలను కాపాడుకునేందుకు ఏడాది వరకు బంగారం కొనుగోలు చేయవద్దని, పెట్రోల్, డీజిల్, వంటనూనెల వినియోగాన్ని వీలైనంత తగ్గించాలని, విదేశీ పర్యటనలను మానుకోవాలని, ఉద్యోగులు వీలైతే ఇంటి నుంచే పనిచేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దాంతో మార్కెట్ మదుపరుల్లో దేశ ఆర్థిక పరిస్థితిపై కొత్త ఆందోళనలు మొదలయ్యాయి. ఇది ట్రేడింగ్ సెంటిమెంట్‌ను మరింత బలహీనపరిచింది. ఒకదశలో 76,000 స్థాయిని కూడా కోల్పోయిన సెన్సెక్స్.. చివరికి 1,312.91 పాయింట్ల(1.70 శాతం) నష్టంతో 76,015.28 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 360.30 పాయింట్లు (1.49 శాతం) క్షీణించి 23,815.85 వద్దకు జారుకుంది. దాంతో బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.6.16 లక్షల కోట్లు తగ్గి రూ.467.30 లక్షల కోట్లకు (4.91 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. కాగా, సూచీలు నష్టపోవడం వరుసగా ఇది మూడో రోజు.

**బీఎసఈలో ఫోకస్డ్ ఐటీ ఇండెక్స్ ఎఫ్ అండ్ ఓ కాంట్రాక్టులు**

బీఎసఈ తన ఫోకస్డ్ ఐటీ సూచీ ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ (ఎఫ అండ్ ఓ) కాంట్రాక్టులను సోమవారం ప్రారంభించింది. దేశంలో ఐటీ రంగ ప్రామాణిక సూచీపై ఆఫర్ చేస్తున్న ఏకైక డెరివేటివ్ కాంట్రాక్టులను ఆఫర్ చేస్తున్న ఏకైక ఎక్స్ఛేంజ్ బీఎ?సఈనే. దేశంలోని 14 అగ్రగామి ఐటీ కంపెనీలు ఈ సూచీలో భాగంగా ఉన్నాయి. పర్యాటకం, ఆతిథ్యం, ఎయిర్‌లైన్ షేర్లూ డౌన్ : విదేశీ పర్యటనలను మానుకోవాలని, డెస్టినేషన్ వెడ్డింగ్‌లు వద్దని సైతం ప్రధాని పిలుపునివ్వడంతో పర్యాటకం, ఆతిథ్య రంగంతో పాటు ఎయిర్‌లైన్ షేర్లూ నష్టాలు చవిచూశాయి. థామస్ కుక్ ఇండియా షేరు 3.88 శాతం, యాత్రా ఆన్‌లైన్ 5.41 శాతం, ఈజీ ట్రిప్ ప్లానర్స్ షేరు 3.27 శాతం, ఇక్సిగో పోర్టల్ ఆపరేటర్ లే ట్రావెన్యూస్ టెక్నాలజీ స్టాక్ 2.94 శాతం నష్టపోయాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ షేరు 4.94 శాతం, స్పైస్‌జెట్ 4.72 శాతం తగ్గాయి. ఇక ఐటీసీ హోటల్స్ 3.19శాతం,తాజ్ హోటళ్ల నిర్వహణ సంస్థ ఐహెచ్‌సీఎల్ 1.83 శాతం, లెమన్ ట్రీ హోటల్స్ 3.28 శాతం నష్టపోయాయి.

**ఈవీ స్టాక్స్ రయ్ రయ్..**

పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలని, విద్యుత్ వాహనాలను ఎంచుకోవాలని ప్రధాని కోరిన నేపథ్యంలో ఎలక్ట్రిక్ వెహికిల్ (ఈవీ) కంపెనీల షేర్లు దూసుకెళ్లాయి. ఏథర్ ఎనర్జీ 6.02 శాతం, జేబీఎం ఆటో 4.75 శాతం, ఓలా ఎలక్ట్రిక్ 2.47 శాతం, ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ 2.16 శాతం బలపడ్డాయి.

**ఒక్కరోజులో 79 పైసలు క్షీణత రూ.95.28 చేరిక**

భారత కరెన్సీ మరింత బలహీనపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 79 పైసలు క్షీణించి సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయి రూ.95.28 వద్ద ముగిసింది. శాంతి ఒప్పందానికి సంబంధించి ఇరాన్ ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించడం, తత్ఫలితంగా ముడి చమురు ధరలు మళ్లీ ఎగబాకడం ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. మన ఈక్విటీ మార్కెట్లో నష్టాలు, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారీగా పెట్టుబడులను ఉపసంహరించుకోవడం, ప్రధాని పొదుపు మంత్రంతో దేశ ఆర్థిక పరిస్థితిపై పెరిగిన ఆందోళనలు కూడా రూపాయిపై ఒత్తిడి పెంచాయని ఫారెక్స్ వర్గాలు పేర్కొన్నాయి.

# సమ్మర్ సేల్స్... నువ్వా, నేనా అంటూ అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ధరల యుద్ధం




భారత ఈ-కామర్స్ మార్కెట్లో మరోసారి ఆఫర్ల మోత మోగుతోంది. దిగ్గజ సంస్థలైన అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ తమ సమ్మర్ సేల్స్‌తో వినియోగదారులను ఆకర్షించేందుకు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌ల విభాగంలో ఈ పోటీ ధరల యుద్ధాన్ని తలపిస్తోంది. భారీ డిస్కౌంట్లు, ఆకర్షణీయమైన బ్యాంక్ ఆఫర్లు, ఎక్స్ఛేంజ్ ప్రయోజనాలతో ఫ్లాగ్‌షిప్, బడ్జెట్ ఫోన్ల ధరలు గణనీయంగా తగ్గాయి. కొత్త ఫోన్ కొనాలనుకునే వారికి ఇది సువర్ణావకాశంగా మారింది. అమెజాన్ తన 'గ్రేట్ సమ్మర్ సేల్'ను మే 8న ప్రారంభించింది. ఈ సేల్‌లో స్మార్ట్‌ఫోన్‌లపై 40% వరకు డిస్కౌంట్లను అందిస్తోంది. పాత ఫోన్ ఎక్స్ఛేంజ్‌పై రూ.66,000 వరకు ప్రయోజనాలు పొందవచ్చు. ముఖ్యంగా, అత్యంత ప్రజాదరణ పొందిన సామ్‌సంగ్ గెలాక్సీ ూ25 అల్ట్రా మోడల్‌పై బ్యాంక్, కూపన్ ఆఫర్లను కలుపుకొని రూ.94,999కే సొంతం చేసుకునే అవకాశం కల్పించింది. గేమింగ్ ప్రియులను ఆకట్టుకునే ఊూూ 15= రూ.42,999కు, వన్‌ప్లస్ నార్డ్ 6 రూ.36,999కు అందుబాటులో ఉన్నాయి. ఎణఖీజ కార్డుల ద్వారా కొనుగోలు చేసే వారికి అదనపు తక్షణ డిస్కౌంట్లు, నో-కాస్ట్ జువీ× సౌకర్యాలు కూడా ఉన్నాయి. అమెజాన్‌కు గట్టి పోటీనిస్తూ ఫ్లిప్‌కార్ట్ 'సాసా లెలే సేల్'ను మే 9 నుంచి 15 వరకు నిర్వహిస్తోంది. ప్లస్ సభ్యులకు మే 8 నుంచే ఎర్లీ యాక్సెస్ లభించింది. స్మార్ట్‌ఫోన్లతో పాటు ల్యాప్‌టాప్‌లు, ఇతర ఎలక్ట్రానిక్స్‌పై కూడా ఫ్లిప్‌కార్ట్ భారీ ఆఫర్లను ప్రకటించింది. ఈ రెండు సంస్థల మధ్య నెలకొన్న ఈ పోటీ వాతావరణం చివరికి వినియోగదారులకే లాభం చేకూరుస్తోంది. తాము కోరుకున్న స్మార్ట్‌ఫోన్‌ను అత్యుత్తమ ధరకు దక్కించుకునేందుకు వారికి మంచి అవకాశం లభిస్తోంది. ఫ్లాగ్‌షిప్ మోడల్స్‌తో పాటు రూ.10,000 నుంచి రూ.30,000 మధ్య ధరలో లభించే బడ్జెట్ ఫోన్‌లపై కూడా ఆకర్షణీయమైన డీల్స్ ఉన్నాయి. కొనుగోలుదారులు ఏదైనా ఫోన్‌ను ఎంచుకునే ముందు రెండు ప్లాట్‌ఫామ్‌లలోనూ ధరలను, ఆఫర్లను సరిపోల్చుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సేల్స్ రికార్డు స్థాయి అమ్మకాలను నమోదు చేసే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ఆఫర్లు స్టాక్ ఉన్నంత వరకు లేదా నిర్ణీత సమయం వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి కాబట్టి, కొనుగోలుదారులు త్వరపడటం ఉత్తమం.

## మహాకాళేశ్వరుడి సన్నిధిలో తమన్నా.. భస్మ హారతిలో పాల్గొన్న నటి




ప్రముఖ నటి తమన్నా ఈ తెల్లవారుజామున మధ్యప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయాన్ని సందర్శించారు. బ్రహ్మ ముహూర్తంలో జరిగే అత్యంత పవిత్రమైన 'భస్మ హారతి' సేవలో ఆమె పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, తన స్నేహితురాలు, నిర్మాత ప్రజ్ఞా కపూర్‌తో కలిసి ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. వేద మంత్రోచ్చారణలు, గంటల నాదాల మధ్య జరిగిన ఈ క్రతువులో తమన్నా అత్యంత భక్తిశ్రద్ధలతో లీనమై ప్రార్థనలు చేస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దర్శనం అనంతరం తమన్నా మీడియాతో మాట్లాడుతూ, "దైవ పిలుపు ఉన్నప్పుడే ఎవరైనా ఈ క్షేత్రాన్ని దర్శించుకోగలరు. ఈ రోజు భస్మ హారతిని వీక్షించే అవకాశం కలగడం నా అదృష్టం. అక్కడ కూర్చుని ఆ ఆధ్యాత్మిక ప్రకంపనలను అనుభూతి చెందడం ఒక గొప్ప శక్తిని ఇచ్చింది" అని తన సంతోషాన్ని పంచుకున్నారు. ఆలయ గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, తన రాబోయే ప్రాజెక్టులు విజయవంతం కావాలని మొక్కుకున్నారు. సినిమాల విషయానికి వస్తే, తమన్నా త్వరలో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వ్యాన్' అనే ఫోక్‌లోర్ థ్రిల్లర్‌లో నటించబోతున్నారు. ఏక్తా కపూర్, టీవీఎఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 ఆగస్టు 28న రక్షా బంధన్ కానుకగా విడుదల కానుంది. మధ్య భారతదేశంలోని దట్టమైన అడవుల నేపథ్యంలో, పురాతన ఇతి హాసాలు, దేవాలయాల చుట్టూ ఈ కథ సాగనుంది. దీపక్ మిశ్రా, అరుణభ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

## బ్లాక్ బస్టర్ హిట్ 'ధురంధర్-2' ఓటీటీలోకి వచ్చేస్తోంది...



సినిమా ప్రియులకు, ముఖ్యంగా ఇంట్లోనే కూర్చుని సినిమాలు చూసే ఓటీటీ ఆడియన్స్‌కు ఈ వారం పండగలాంటిది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, జియోహాట్‌స్టార్ వంటి ప్రముఖ ప్లాట్‌ఫామ్‌లలో ఏకంగా 15కు పైగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు సందడి చేయనున్నాయి. వీటన్నింటిలో ప్రధాన ఆకర్షణగా రణవీర్ సింగ్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' (ధురంధర్ 2) నిలుస్తోంది. 2025లో వచ్చిన సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో రణవీర్ సింగ్ మరోసారి జస్కిరత్ సింగ్ రంగి పాత్రలో కనిపించనున్నారు. పాకిస్థాన్‌లోని కరాచీలో హమ్జా అలీ మజారీగా అతను ఎలా ఎదిగాడనే కథాంశంతో ఈ సినిమా సాగుతుంది. భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రంలో అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్. మాధవన్ కీలక పాత్రలు పోషించారు. 'ధురంధర్ 2' మే 15 నుంచి జియోహాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇక నెట్‌ఫ్లిక్స్‌లో సైఫ్ అలీ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'కర్తవ్య' మే 15న విడుదల కానుంది. ఓ జర్నలిస్ట్ హత్య తర్వాత కుటుంబం, విధి నిర్వహణ మధ్య నలిగిపోయే ఎస్‌హెచ్‌ఓ పాత్రలో సైఫ్ నటన ఆకట్టుకోనుంది. అలాగే, యూపీ సూపర్ కాప్ అవినాష్ మిశ్రా నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన 'ఇన్‌స్పెక్టర్ అవినాష్' రెండో సీజన్ కూడా అదే రోజు నెట్‌ఫ్లిక్స్‌లో రానుంది. ఇందులో రణదీప్ హుడా మరోసారి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఇవే కాకుండా, రైన్ గోస్లింగ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్ట్ హైల్ మేరీ' అమెజాన్ ప్రైమ్‌లో, ప్రముఖ కమెడియన్ జీవితంపై తీసిన డాక్యుమెంటరీ 'మార్టీ: లైఫ్ ఈజ్ షార్ట్' నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు 'కాలిదాస్ 2', 'తిమ్మరాజుపల్లి టీవీ', 'డెవిల్ మే క్రై: సీజన్ 2' వంటి మరికొన్ని చిత్రాలు, సిరీస్‌లు కూడా ఈ వారం ప్రేక్షకులను అలరించనున్నాయి. మొత్తం మీద ఈ వారం యాక్షన్, థ్రిల్లర్, కామెడీ, సై-ఫై వంటి విభిన్న జానర్లతో ఓటీటీ ప్రియులకు ఫుల్ మీల్స్ ఖాయం.

# 'అన్ దేఖి' (సోనీ లివ్) సిరీస్ రివ్యూ!




హిందీలో రూపొందిన భారీ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ లలో 'అన్ దేఖి' ఒకటోగా చెప్పుకోవచ్చు. ఈ సిరీస్ నుంచి ఇంతవరకూ 4 సీజన్లు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. 2020 మొదలు 2024 వరకూ మూడు సీజన్లు ఆడియన్స్ ను అలరించాయి. మే 1వ తేదీ నుంచి హిందీతో పాటు ఇతర భాషలలో 4వ సీజన్ స్ట్రీమింగ్ అవుతోంది. సిద్ధార్థ్ సేన్ గుప్తా దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ఎలా ఉందనేది ఇప్పుడు చూద్దాం.ద'మనాలి'లోని రిసార్టులో జరిగిన కాల్పులలో 'రింకూ' భార్య ముస్కాన్ చనిపోతుంది. పాపాజీ కారణంగానే ఆమె చనిపోయిందని అంతా భావిస్తారు. కోడలిని హత్య చేసిన మామగారిగా అతని గురించి మీడియాలో అనేక రకాల కథనాలు వెలువడతాయి. పాపాజీకి రింకూ పెంపుడు కొడుకు. పాపాజీ చేసే కార్యకలాపాలకు అతనే ప్రధానమైన ఆయుధం. అతను కూడా తన భార్యను పాపాజీనే షూట్ చేశాడని నమ్ముతాడు. ఈ కేసు విషయంగా జైల్లో ఐదేళ్లుగా పాపాజీ శిక్షను అనుభవిస్తూ ఉంటాడు. జరిగిన హత్యకి తాను కారకుడిని కాదనీ, తన తమ్ముడైన 'మహి' అని అతను చెబుతూనే ఉంటాడు. కానీ ఎవరూ పట్టించుకోరు. పాపాజీ జైల్లో మగ్గుతూ ఉండగానే, రింకూ నాయకత్వంలో వాళ్ల కార్యకలాపాలు మరింత ముందుకు దూసుకుని వెళుతూనే ఉంటాయి. పాపాజీ తమ్ముడైన 'మహి' ముగ్గురు కొడుకులకు ఇది అంతగా నచ్చదు. జోగీ దిలాన్ .. సుఖ్ దిలాన్ .. బాబీ దిలాన్ ఈ ముగ్గురూ కూడా, తండ్రి ప్రోత్సాహంతోనే రాంగ్ రూట్లో వెళుతుంటారు. ఈ ముగ్గురికీ కూడా రింకూతో పేచీ నడుస్తూనే ఉంటుంది. రిసార్ట్ లో జరిగిన కాల్పుల విషయంలో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న 'కవిత' కనిపించకుండా పోవడంతో, సరైన ఆధారాలు లేని కారణంగా జైలు నుంచి పాపాజీ రిలీజ్ అవుతాడు. కవిత ఏమైపోయిందో తెలుసుకోవడం కోసం అతను తన కొడుకైన దమన్ ను పంపిస్తాడు. ఇక మరొక వైపున చండీఘర్ పరిసర ప్రాంతాలకు చెందిన పేద అమ్మాయిలు కనిపించకుండా పోతుంటారు. ప్రీతి అనే ఒక అమ్మాయి కేసుతో ఈ రాకెట్ ను ఛేదించడానికి పోలీస్ ఆఫీసర్ 'రాశి' రంగంలోకి దిగుతుంది. ఈ విషయంలో ఆమె ఎస్పీ వరుణ్ ఘోష్ సాయం తీసుకుంటుంది. ఈ రాకెట్ వెనకున్నదెవరు? రిసార్టులో ముస్కాన్ మరణానికి కారకులు ఎవరు? ఈ కేసులో సాక్షిగా ఉన్న కవిత ఆచూకీని దమన్ తెలుసుకోగలుగుతాడా? అనేది మిగతా కథ. అన్నదమ్ములకు సంబంధించిన రెండు సంపన్న కుటుంబాలు .. ఆ రెండు కుటుంబాలకు చెందిన వారసులు .. పగలు .. ప్రతీకారాలు .. నియంతృత్వ వైఖరి చుట్టూ అల్లుకున్న కథ ఇది. ఒకరిపై ఒకరు పై చేయి సాధించడానికి చేసే ప్రయత్నాలు చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఒక వైపున తన భార్య మరణానికి కారకుడైన తన పెంపుడు తండ్రిపై కోపంతో రగిలిపోతూనే, మరోవైపున శత్రువుల పాలిట నిర్దయగా ప్రవర్తించే రింకూ పాత్రనే ఈ కథకు ప్రధానమైన కేంద్ర బిందువు. మరో వైపున రింకూకి చేరువ కావడానికి దీపిక ప్రయత్నించడం .. తన భార్య స్థానంలోకి దీపికను రానీయడానికి రింకూ అంగీకరించకపోవడం .. రింకూ శత్రువులు ఆమె కదలికలపై నిఘా పెట్టడం .. చండీఘర్ లో అదృశ్యమైపోయిన ప్రీతి కేసు, దాని వెనకున్న అమ్మాయిల అక్రమ రవాణా రాకెట్ వంటి అంశాలు ఈ కథపై ఆసక్తిని రేకెత్తిస్తూ ముందుకువెళతాయి. ముస్కాన్ చనిపోవడానికి కారకులు ఎవరు? ప్రత్యక్ష సాక్షిగా ఉన్న కవిత ఏమైపోయింది? అమ్మాయిల రాకెట్ వెనకున్న అదృశ్య వ్యక్తులు ఎవరు? అనే మూడు ప్రధానమైన అంశాలను కలుపుకుంటూ ఈ కథ వెళుతుంది. రింకూ అతని తమ్ముడు దమన్ పాత్రలను, వాళ్ల ముగ్గురు కజిన్స్ పాత్రలను డిజైన్ చేసిన తీరు ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. ఈ నేపథ్యంలో వచ్చే సైమన్ .. డీజే .. లక్కీ పాత్రలు కూడా ప్రేక్షకులను కొంతవరకూ ప్రభావితం చేస్తూ వెళతాయి. కథ బలంగా ఉండటం వలన .. స్క్రీన్ ప్లే కూడా అంతే పట్టుగా సాగుతూ వెళ్లడం కనిపిస్తుంది. పాత్రలను .. యాక్షన్ సన్నివేశాలను డిజైన్ చేసిన విధానం ఆకట్టుకుంటుంది. ఆర్టిస్టులంతా కూడా తమ పాత్రలకు న్యాయం చేస్తూ వెళ్లారు. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ వర్క్ చాలా నీట్ గా అనిపిస్తాయి. నిర్మాణ విలువ పరంగా మరిన్ని మార్కులు దక్కించుకునే సిరీస్ ఇది. డబ్బు .. అనుచరులు .. ఆయుధాలు ఉన్న వ్యక్తులు వ్యవస్థలను ఎలా తయారు చేస్తారు? తమ చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తారు? అనే విషయాన్ని ఆవిష్కరించడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. అయితే ఈ సిరీస్ ను ఫ్యామిలీతో కలిసి చూడలేము. అభ్యంతరకరమైన సన్నివేశాలు .. సంభాషణలు ఉన్నాయి. కాస్త కంగారు పెట్టే రక్తపాతం కూడా లేకపోలేదు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com